# జగదాంబ

**- బద్దిగం అరుణశ్రీ**

ఆ వీధి పేరు మొదట్లో 'పడమటి వీధి'ట. జగదాంబ ఆ వీధిలోకి కాపు రానికొచ్చిన అయిదారేళ్లకి జనం అసలు పేరు మరచిపోయారు. అంతా 'జగదాంబవీధి' అని పిలవడమే అలవాటయింది. ఇది నే విన్న సంగతి లెండి. ఆవిడని అంటే జగదాంబని ఆరేళ్లనుంచీ చూస్తున్నాను.

మా వారికీ ఊరు బదిలీ అయి వచ్చిన దగ్గర్నుండి ఈ వీధిలోనే ఉంటున్నాం. సౌమ్యంగా మాట్లాడగా, సన్నగా నవ్వగా నేనేనాడూ చూడలేదు. చూడాలని కోరికగా ఉండేది కొన్నాళ్లు. కానీ ఇప్పుడిప్పుడు ఆవిడకి ఆ గయ్యాళితనమే తప్ప 'సౌమ్యత' అనేది ఆమె స్వభావానికి ఆపాదించడం, ఊహలో కూడా కష్టసాధ్యమనిపించింది.

బెదురు చూపులతో, చెంగుచెంగున గెంతుతూ మహా చురుగ్గా గజరాజుని ఊహించు కోగలమా?

దాని ఉన్నతమైన శరీరం, మందగమనం, ఠీవి...ఇవన్నీ దానికమరిన లక్షణాలు. ఇందులో ఏ లోపం కనిపించినా "అబ్బే! ఏనుగా...ఇదా..." అంటూ చప్పరించేస్తాం.

'పులి' అనగానే భయం లాంటిది కలిగినా, అది బేలచూపులు చూస్తూ మనం రొట్టెముక్క విసిర్తే పిల్లిలా వచ్చి కరుచుకు పారిపోతే భరించగలమా?

ప్రపంచంలో మనం చనువుగా చేరరానివీ, మనకి భయం కలిగించేవీ కొన్ని ఉన్నాయి. అంత మాత్రం చేత వాటిని అసహ్యించుకోము. పైవాటిలో ఉండే ఒకానొక విలక్షణమైన సౌందర్యమనండి, మరేదో ఆకర్షణనండి మనల్ని ముగ్ధుల్ని చేస్తుంది.

అలాగే జగదాంబకా చండిక వేషమేగాని, సీతమ్మవారిలా ఉంటే ఆవిడ సంగతి ఎవరికీ అక్కరలేకపోను.

ఐతే జగదాంబ ఆకారం భీకరం కాదు. పుష్టిగా, కాస్త పొట్టిగా ఉంటుంది. పచ్చని చాయ, గుండ్రటి మొహంతో విశాలంగా ఉన్న కళ్లు చూస్తే, 'ఎంత అందం?' అని అనిపించదు జనానికి. చూపుల్లో కోపం, ఎదుటివారి పట్ల క్రోథం, అసహనం మొదలైన భావాలే ఎప్పుడూ తారట్లాడుతుంటాయి కనుక చటుక్కున 'అబ్బ! ఏం కల్లురా బాబూ! అమ్మవారిలా! గుడ్లురిమి చూసిందంటే పిల్లలు జడుసుకోవాలి' అంటూ చుట్టుపక్కల ఇల్లాళ్లు మెటికలు విరవడం కద్దు.

జగదాంబ గురించి ఎరగని వారు ఆవిడని చూసిన మొదటి క్షణంలోనే 'అందమైన మనిషే' అనుకోక మానరు. కానీ ఆవిడ నోరు ఎరిగున్న ఊరివారంతా ఒకటే చెప్తారు. (ఎవ్వరైనా జగదాంబ ఎలా ఉంటుంది అని అడిగితే).

"అబ్బో! ఆవిడా! రాక్షసిలెండి. మనిషా... ఆ ఉంటుంది పొట్టిగా, లావుగా, గుమ్మటంలాగా ఎంతెంత కళ్లనుకున్నారు - చూస్తేనే భయం" అని.

ఆవిడ స్వభావంలోని కరుకుదనం వల్ల ఆవిడ అందం ప్రజల కళ్లముందు భీకరమై పోయింది. అదీ నిజమేలెండి. సోక్రటీస్ భార్య (ఆవిడ పేరేమిటోగానీ) చండిక - ఇలాంటి ఆడవాళ్లు అందంగా, చలాకీగా, సొగసుగా, మెరుపుతీగల్లా మిలమిలలాడుతూ ఉంటారని ఎవరేనా చెప్తే, నమ్మాలనిపిస్తుందంటారా?

జగదాంబ రూపురేఖలెలా ఉన్నా, ఆవిడ కంఠం మాత్రం మైకు లేకపోతే మూడు వీధులకీ, ఉంటే ముప్పై వీధులకీ వినిపిస్తుంది. మా ఇంటి ప్రక్కనే ఉంటున్న సంగీతం మాస్టారంటూ ఉంటారు.

పొద్దున్నే కుళాయి దగ్గర జగదాంబ కంఠం వినబడటంతోనే, "అదిగో...జగజ్జనని 'కథన కుతూహలం', ఆరంభం చేసింది" అని.

"భగీరథుడు గంగని తెచ్చాట్ట. ఏదీ ఈ మునిసిపాలిటీ కొళాయిలోంచి మూడు చుక్కలు నీళ్లు తెప్పించమనండి చూద్దాం" అంటూ జగదాంబ భగీరథుడ్ని సవాలు చేస్తుంది.

'చుక్కమ్మ కోడలు నూతిలో పడిందట' ఎవరో అంటారు పక్కనే. లపీమని జగదాంబ అంటుంది. "నుయ్యి పాడెట్టడానికి కాకపోతే ఎందుకా దౌర్భాగ్యప్పనులు" అని.

"నిన్నట్నుంచి మా రవిగాడికి జ్వరం వదినా" అని పక్కింటి ఇల్లాలు సానుభూతి నాశిస్తూ చెపుతుంది.

"ఔనూ... గారం పేరు చెప్పి అడ్డమైనవీ పెట్టేస్తే పిల్లాడికి అరగొద్దూ"

పక్కింటామె కష్టపెట్టుకునో, కోపం తెచ్చుకునో "అదేమిటొదినా... అలా మాట్లాడతారు" అనేసరికి మూతి మూడు వంకర్లు తిప్పి, చేతులు ఝాడిస్తూ "బాగుందమ్మాయ్, నేనేం తప్పు మాటనలేదు. పిల్లవాడి గురించే బాధతో అన్నాను. ఐనా నాకెందుకు. ఉన్న మాటంటే ఉలుకని..." సాగదీస్తూ వెళ్లిపోతుంది.

మేమీ ఊరు వచ్చిన కొత్తలో మా అమ్మ వచ్చింది. జగదాంబ ఇంటికి వెళ్లాం, నలుగుర్నీ పరిచయం చేసుకునే ఉద్దేశ్యంతో. జగదాంబ అద్దెకుంటున్న వాటాతో కలిసి ఆ ఇంట్లో ఆరు వాటాలున్నాయి.ఆ

ఇంటిని అన్ని భాగాలుగా విభజించిన ఇంటి యజమాని యొక్క సూక్ష్మబుద్ధిని, తెలివితేటల్నీ మెచ్చుకోకుండా ఉండలేం. అంతా మధ్యతరగతి గాళ్లు. వారందరికీ ఓవిధంగా జగదాంబ రాణి.

"ఏమిటండీ! ఒక్కటే బాత్‌రూమా అందరికీ?" అమ్మ ఆశ్చర్యంగా అడిగింది. నేనూ "పైపుకూడా ఒక్కటే ఉంది" అన్నా. జగదాంబ మాకు ఇల్లు చూపిస్తుండల్లా ఠక్కున ఆగి కొంగు దులిపి మళ్లీ నడుమున దోపుతూ, "ఔనమ్మా! ఏం చెప్పమంటారీ ఇంటి వరస! మొగుళ్లు తప్ప అంతా ఉమ్మడే ఇక్కడ" అంది పెద్దగా.

అదిగో...అలా ఉండేది ఆవిడ మాట తీరు. "ఉండేది" అని ఎందుకంటున్నానంటే ఇప్పుడు ఆవిడ తీరు చూసి నిర్ఘాంతపోని నరమానవులు లేరు. ఈ విషయం చెప్పే ముందు ఆవిడ భర్త గురించి కొంత చెప్పాలి.

★★★

అతని పేరు ముకుందం. వడలిన పొట్లకాయలా ఉంటాడు. కళ్లు చూస్తే పరిశీలనగా, ఉలిక్కి పడతాం.

పిల్లలకి 'పులి - బంగారు కంకణం' కథ చెప్తాం చూడండి. అదిగో...అందులోని పులి స్వభావం అనిపిస్తుంది. ఏదో శక్తి అతనిలోని క్రూరత్వాన్ని అణచిపెడుతోంది గానీ లేకపోతేనే... "ఎంతకైనా తగును" అన్నట్లుంటుంది వాలకం. కానీ, జగదాంబ ముందు పిల్లి! ముఖంలో దైన్యం, నీరసం అప్పుడప్పుడు వైరాగ్యం తొంగి చూస్తుంటాయి. లోకులు 'పాపం జగదాంబ మొగుడు' అనుకుంటారు.

కాని వీటన్నిటి వెనక అతనిలోని కపటం తొంగి చూస్తూనే ఉంటుంది. సాయంత్రమయ్యేసరికి వీధి అరుగు మీద చతికిలబడి, ఆకాశంలోకి చూపులు నిగిడ్చి శక్తియుక్తులు కోల్పోయిన మాంత్రికుడిలా కూచుంటాడు. ఆఫీసు నుండి వచ్చేసరికి పిల్లల 'ముఖారి' రాగాలాపన తారాస్థాయిలో ఉంటుంది. అతనికో గ్లాసు చల్లటి కాఫీ ఇస్తూ, అందుకుంటుంది జగదాంబ.

"పెద్దాడికి నోట్‌బుక్ కొనివ్వలేదుట. స్కూల్లో తిట్లు తిన్నాట్ట ఇవాళ. ఇంతోటి బోడి ఆఫీసుకు ఆలస్యమవుతుందనే...వాడికా పుస్తకం కొనివ్వకుండా పరిగెట్టారు?"

"నాకూ జామెట్రీబాక్స్ కావాలన్నా! ఎన్నాళ్లు ముష్టి అడుక్కోవడం. ఎప్పుడు కొంటాడో అడుగు. "రెండోవాడు బిళ్లంగోడు చేత్తో పట్టుకుని పరుగున వస్తాడు.

వాడి కళ్లలో తండ్రి పట్ల తనకి వస్తువు కొనలేదన్న కోపం కన్నా, నిర్లక్ష్యం, హేళన ఎక్కువ కనిపిస్తాయి. తల్లి, తండ్రి అసమర్థతని రకరకాలుగా గానం చేస్తుంటే పిల్లలిద్దరూ యథాశక్తి పక్క వాద్య గాళ్లలా కచేరీ రక్తి కట్టిస్తారు. చుట్టుపక్కల ఇళ్లవారికి అప్పుడప్పుడు వినోదం కలిగించినా,

వారిలో ఇంక ఆ రసాస్వాదన శక్తి మిగిలి లేదు. జగదాంబ ఇంట గెలిచి రచ్చకెక్కింది.

నాతో ఎక్కువగా ఎప్పుడూ మాట్లాడలేదావిడ.



ఎవరితోనో అనగా, తెలిసింది నాకు. కృష్ణవేణిది ముభావం. - చదువుకున్నదని గర్వం కాబోలు' అని. నిజం చెప్పొద్దు! అంతటితో ఊరుకున్నందుకు గాను నాకు సంతోషమే కలిగింది. ఎందుకంటే ఏదో ఓ సందర్భంగా ఆవిడ చేత ఘాటుగా విమర్శింపబడని వాళ్లు ఆ ఊరి మొత్తంలో లేరు. సాధారణంగా అందరూ గయ్యాళితనానికి ఉదాహరణగా ఏ 'చండిక' అనో, సినిమా 'సూర్యకాంత' మనో అంటూ ఉంటారు.


కానీ ఆ ఊరి వాళ్లు మాత్రం 'జగదాంబ'ని ఉదహరిస్తూ ఉంటారు. అంతెందుకు. నే కాస్త గట్టిగా మాట్లాడినా, కసిరినా మా వారు "జగదాంబ గారి గాలి సోకిందా ఏమిటి?'' అంటూ ఉంటారు.

ఇంత పేరు సంపాదించుకున్న ఆవిడ మీద నాకు మాత్రం ఎందుకు జాలిగా ఉంటుంది. భర్తకి సుఖమివ్వలేదు. చుట్టుపక్కల వారితో సఖ్యత లేదు. పిల్లలలోను ఓ క్రమశిక్షణ లేదు. కేవలం నోరు పెట్టుకు నెగ్గుతున్న ఈ మనిషికి సుఖమనేది ఉంటుందా అనిపిస్తుంటుంది.

## విందు- పసందు!



టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ (గుల్షన్ కుమార్ కొడుకు) ఇటీవల పెళ్లి చేసుకున్నాడు. ఆ సందర్భంగా తమ ఫ్రెండ్షిప్‌కి నిదర్శనంగా అన్నట్టు రిసెప్షన్‌ని తన ఖర్చుతో ఏర్పాటు చేసాట్ట హీరో సల్మాన్ ఖాన్. ఇలా అతని పెళ్లికి ఇతను విందు ఏర్పాటు చేస్తే, ఆ విందుకి వచ్చిన అతిథుల్ని ఆహ్వానించే బాధ్యత మరొకరు నెత్తిన వేసుకున్నారు. వారెవరో కాదు, సల్మాన్ ఖాన్‌కి మంచి దోస్తు అయిన కత్రినా కైఫ్. చాలా కాలంగా సల్మాన్-కత్రినాల ప్రేమాయణం వినిపిస్తున్నా అదింతవరకూ పెళ్లిదాకా రాలేదు. తమ పెళ్లి విందెలాగూ ఇప్పట్లో లేదేమో అందుకనే భూషణ్ పెళ్లి విందుని తాము ఆర్గనైజ్ చేసినట్టున్నారు.




ఏ పరిస్థితుల వల్ల, ఏ అసంతృప్తి వల్ల 'జగదాంబ ఇలా తయారయిందో' అని ఊహించడానికి ప్రయత్నించేను. ఏదో సందర్భంలో మా వారి దగ్గరన్నారు.

"ఆవిడని అర్థం చేసుకోడానికి ఎవరూ ప్రయత్నించలేదేమో! ప్రతివారూ ఆవిడ నోటికి భయపడి దూరంగానే మసలుతారు'' అని. మా వారు నవ్వుతూ "ఆ అర్థం చేసుకునే పని మాత్రం నువ్వు చెయ్యకు సుమా! ఎందుకూ సుఖాన్న ఉన్న ప్రాణాన్ని కష్టాన్న పెట్టుకుంటావు?'' అని వేళాకోళం చేశారు. కానీ కొద్దో, గొప్పో ఆ అవకాశం మా బాబాయ్ రాక వల్ల వచ్చింది.

బాబాయ్ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసరు. కొద్ది రోజుల్లోనే రిటైరవ్వబోతున్నాడు. నేనంటే ప్రాణం. అన్నగారి కూతురనే గాక తనకి ఆడపిల్లలు లేకపోవటం మూలాన అనుకుంటాను. నాకు బాబాయ్ దగ్గర చనువు, గారమూను. ఆరేళ్లకి నన్ను చూడ్డానికొచ్చాడని కోపగించేను బాబాయ్ వచ్చీ రావడంతోనే.

"కృష్ణా! చిన్నతనం పోలేదు సుమా నీకు. వద్దామనుకుంటూనే అలా గడిచిపోయింది. ఆ నార్త్ కింక శాశ్వతంగా గుడ్‌బై చెప్పేశాను. ఇక రిటైరయ్యే దాకా మన వైపే నా ఉద్యోగం. అంతేకాదు. మీ ఇంటి పక్కనే ఇల్లుకొని ఇక్కడే ఉండిపోతాను'' ఈ వార్త నాకు ఆశ్చర్యంగా అనిపించింది.

"అదేమిటి బాబాయ్! ఈ ఊళ్లో ఇల్లు కొంటావా? ఇంకే ఊరు నచ్చలేదూ?''

"దీనికేం లోపమొచ్చింది చెప్పు. గాలీ, నీరూ మంచి ఆరోగ్యప్రదంగా ఉంటాయి. మన వాళ్లందరికీ దగ్గర. ముఖ్యంగా నీకు...'' అంటూ ఆగాడు.

"ఆ! మాకు బదిలీ అయి...'' అంటూ ఉండగానే.

"అవ్వనివ్వనుగా'' అంటూ నవ్వాడు బాబాయ్. బాబాయ్‌కున్న పలుకుబడి చాలా గొప్పదే. ఆ విషయంలో సందేహం లేదు. అసలు బాబాయ్, అందం, ఐశ్వర్యం, హోదా అన్నీ కలిసిన అదృష్టవంతుడు. బాబాయ్‌ని తల్చుకుని గర్వపడుతుంటాను కూడా అప్పుడప్పుడు.

ఇంతకీ బాబాయ్ కొనదలచుకున్న ఇల్లు జగదాంబ ఉంటున్న పక్క ఇల్లే. అన్నీ సెటిల్ చేసుకోవడం, గృహప్రవేశానికి ముహూర్తం నిశ్చయించడం కూడా జరిగిపోయాయి. "కొత్తగా కట్టిన ఇల్లయితే బాగుండును'' అంటూ పిన్ని సణిగినా, ఇల్లు చూశాక తృప్తి పడింది. కట్టి అట్టే కాలం కాలేదు. కొత్తగానే ఉంది.

గృహప్రవేశం రోజు శ్రీవారు, పిల్లలతో సహా బాబాయిగారి కొత్త ఇంట్లో సందడిగా గడిచింది. మాటల్లో అన్నాను. "బాబాయ్! మీకు నిత్యం సందడే అనుకో. మేలుకొలుపు ఇక పిన్ని పాడక్కర్లేదు నీకు మున్సిపాలిటీ కుళాయి దగ్గర జగదాంబ కంఠమే.

ఈ వీధిలో అందరికీ మేలుకొలుపు పాడేస్తుంది. మీకు మరీ పక్క ఇల్లేనేమో. జగదాంబ పుణ్యమా అని రేడియో, టీవీ వార్తలు పెట్టుకునే అవసరం కూడా ఉండదు మీకు'' అని.

"అంత చిన్న కంఠమా బాబూ!'' పిన్ని అడిగింది నవ్వుతూ.

"మరేమనుకున్నావ్. నువ్వు జాగ్రత్తగా ఉండాలి పిన్నీ. మీ ఇంటి మీద కాకి వాళ్లింటి మీద వాలినందుక్కూడా జగడం పెట్టెయ్యగలదు తల్చుకుంటే. నీకు తెలిసిన సంగతైనా సరే 'ఇదెలా చేయాలి వదినా, నిన్ను అడిగి తెలుసుకోవాలని వచ్చాను' అంటూ వినయం చూపిస్తే చాలు. జగదాంబ క్షణంలో ప్రసన్నమైపోతుంది. అక్కడే ఉన్న బాబాయి కల్పించుకుంటూ, "అమ్మాయ్! ఏ మనిషి యొక్క మంచి చెడ్డలూ కూడా బాహ్యప్రవర్తనని బట్టి నిర్ణయించలేం. ముఖ్యంగా ఇలాంటి వారున్నారే, వాళ్లని ఏ పరిస్థితుల్లో ఇలా మార్చి ఉంటాయి. కొంత అవగాహన చేసుకునేందుకు ప్రయత్నించి చూస్తే మనకి దారి దొరుకుతుంది. దేనికైనా సానుభూతి అనేది కొంత అవసరమమ్మా!'' అన్నాడు. ఈ మాటలని ఎందుకో నిట్టూర్చాడు. బాబాయ్ కంఠంలో మార్పు చెవులకి సోకి ఆశ్చర్యంగా చూశాను. కొద్దిగా మ్లానమైంది ముఖం.

ఆరోజు రాత్రి అక్కడే ఉండిపోయాం. తూర్పువేపు గదిలో పక్కలు వేయించింది పిన్ని.

జగదాంబ ఇంటికి, బాబాయ్ ఇంటికీ గోడ మాత్రమే అడ్డం. అవతల వారి పెరడు కనిపిస్తూ ఉంది.

కిటికీలోంచి చూస్తుంటే జగదాంబ ఇంటి పెరట్లో ఓ పక్క నీళ్ల వంపు, దాని పక్కనే ఓ బాత్‌రూమూ, రేకులతో కట్టిన మరో షెడ్డూ ఉన్నాయి. పెరట్లో అటు ఇటూ మందార మొక్కలు, మధ్యగా పెద్ద తులసికోట, జగదాంబ వాటాలో తలుపుకు దగ్గరగా ఉంది.

కిటికీ పక్కగా మంచం వేయించుకున్నాను నేను. వెన్నెల కిటికీలోంచి చల్లగా ప్రవేశిస్తుంది. ఆ గది విశాలంగా ఉండటం మూలాన అందరికీ అక్కడే పక్కలమర్చింది పిన్ని కబుర్లు చెప్పుకుంటూ. అలాగే నిద్రలోకి జారాం అందరం.

చటుక్కున ఎందుకో మెలకువ వచ్చింది నాకు. అంతా నిశ్శబ్దం. పౌర్ణమి కాబోలు. చంద్రుడు పకాలున నవ్వుతున్నాడు వెలుగుల్ని వెదజల్లుతూ. ఏదో పిట్ట రెక్కలు టపటపలాడించిన చప్పుడు, వెన్నెల సరసులో స్నానం చేస్తూ పిల్లగాలి తగిలి చలికి రవంత వణికినట్లు ఆకులు కదిలాయి. ఎంత చల్లగా ఉంది ఈ నిశ్శబ్దంలో పుచ్చపువ్వు లాంటి ఈ వెన్నెల ఆప్యాయంగా నన్ను చుట్టుకుని, మెత్తగా ఏదో చెప్పబోతున్నట్లుగా ఉంది. కొద్దిగా తలెత్తి మేఘంలో సగం దాక్కున్న చంద్రుడ్ని చూడబోయాను. అంతలోనే ఉలిక్కిపడ్డాను. పక్క పెరట్లో, తులసికోట దగ్గర ఎవరదీ? కుతూహలంగా చూశాను పరికించి. ఇంకెవరూ? జగదాంబ. తులసికోటకి జేరగిలబడి కూర్చుని ఉంది కిందనున్న సిమెంటు చప్టామీద చతికిలబడి.

ఇదేమిటీ? ఈ టైములో ఇలా కూర్చుంది? తలగడ మీద మోచేయి ఆన్చి, అరచేతిలో తలపెట్టుకుని అటు తిరిగి ఆవిడనే పరిశీలనగా చూడ్డం మొదలు పెట్టాను. "ఇంట్లో మొగుడి మీద అలిగి రాలేదు కదా పెరట్లోకి?" అని నవ్వుకున్నాను. వెన్నెల్లో స్పష్టంగా కనిపిస్తోంది. తల కొద్దిగా వెనక్కి వాల్చిందావిడ తులసికోటకి. అంతే ఆ క్షణమే ఆ దృశ్యమే నాకావిడ మీద అంతకు ముందున్న అభిప్రాయాన్ని మార్చేసింది. అంతేకాదు. బాబాయ్ మధ్యాహ్నం చెప్పిన మాట నా మనసులో మెదిలింది. ఆవిడ కళ్లలో ఎంత వేదన! ఎంత బాధ! ముఖమంతా దైన్యం అలుముకుంది. ఆ కూర్చున్న తీరులో ఎంత నిస్పృహ, నిర్జీవత్వం! సర్వం పోగొట్టుకున్న దానిలా అప్పుడే ఆత్మీయుల్ని శాశ్వతంగా సాగనంపినట్లుగా, ప్రపంచమంతా తన్ను నిస్సహాయుర్ని చేసి పరిహాసిస్తున్నట్లుగా...అబ్బ!

ఆ కూర్చున్న తీరు ముఖకవళికలు, ఆకాశంలోకి ఆ చూపులు...ఎంత దీనంగా కనబడిందనుకున్నారు!? జగదాంబేనా అంటూ విస్తుపోయాను. ఒంటరిగా పెరట్లో నిస్తేజంగా నిర్వేదంగా అలా కూర్చున్న ఆవిడని చూస్తే, అకస్మాత్తుగా జాలిలాంటిదీ పొంగి వచ్చింది నాలో. ఆవిడ ఈ లోకంలో ఉన్నట్టు లేదు. "ఎండ బెట్టుకున్న వడియాల మీద మట్టి పోశాడని సాయంత్రం పక్కింటి పిల్లవాడిమీద ఉరుములు, పిడుగులతో తిట్లవర్షం కురిపించిన మనిషేనా ఈవిడ" అనిపించింది.

మబ్బులు కమ్మిన ఆకాశంలా ఉందిప్పుడు. ఇన్నాళ్లూ నే చూసిన జగదాంబ వేరు. ఈవిడ వేరు అనిపించింది. అలా ఎంతసేపు నేనా కిటికీలోంచి ఆవిడని పరికిస్తున్నానో నాకే తెలియలేదు. ఆవిడలో మాత్రం చలనం లేదు. విషాదం మానవ రూపంలో గడ్డ కట్టినట్టు అలాగే కూర్చుంది. నా తలదగ్గర అలికిడి అయితే చూశాను ఉలిక్కి పడి. ఎప్పుడు వచ్చాడో మంచం దగ్గర నిలబడి కిటికీలోంచి అటే చూస్తున్నాడు బాబాయ్. చేతులు కిటికీ రెక్క మీద ఆన్చి కొద్దిగా వంగి.

"ఏం కావాలి బాబాయ్" లేస్తూ అన్నాను.

"ఉష్" గట్టిగా మాట్లాడవద్దని సౌజ్ఞ చేస్తూ అన్నాడు.

వింతగా చూశాను. గొంతు తగ్గించి "మంచినీళ్లు పెట్టలేదా పిన్ని" అన్నాను. నా గొంతు నాకే విచిత్రంగా వినిపించింది. చప్పుడు కాకుండా నవ్వాడు బాబాయ్. ముందుకు వచ్చి మంచం మీద తలగడ వేపు కూర్చుంటూ అన్నాడు 'నువ్వు లేచావేం?"

"ఎందుకో చటుక్కున మెలకువ వచ్చింది. అలా చూసేసరికి..." అంటూ ఆగాను.

తలపంకించాడు బాబాయ్. అయోమయంగా ఉంది నాకు. లేచి సర్దుకుని మంచంమీద కూర్చుంటూ అడిగాను.

"ఏమిటి బాబాయ్!"

బాబాయ్ ఓసారి గదంతా కలియజూశాడు. అంతా గాఢ నిద్రలో ఉన్నారు. "టైమెంతయిందో?" మళ్లీ నేనే అన్నాను.

"పన్నెండవుతోంది" నెమ్మదిగా అన్నాడు బాబాయ్.

చూపంతా జగదాంబవేపే ఉంది. నేను నివ్వెరపోయి చూస్తున్నాను. ఓ పది


## ఐస్ ఫెస్టివల్

ఈ వేసవి కాలంలో ఐస్ మాట వింటేనే హాయిగా అనిపిస్తుంది. చైనాలో హార్బన్ పట్టణంలో మంచు బిల్డింగ్స్, మంచు కోటలు చూడ్డానికి వెళ్లి రావాల్సిందే. శీతాకాలం ప్రవేశించగానే మూడువారాల్లో ఈ ఐస్ ఫెస్టివల్ జరుగుతుంది. చైనా సంస్కృతిని పెంచే ఐరోపా కట్టడాలు, ఆసియా సంస్కృతిని చూపించే కట్టడాలు... ఇవన్నీ తిలకించడానికి ట్రైన్ కూడా వుంటుంది. అందరూ ఇవన్నీ చూసి తెగ సంతోషపడిపోతున్నారు.

## చక్కనమ్మ చిక్కితే...!

చక్కనమ్మ చిక్కినా అందమే కదా. ఎంత సన్నగా వుంటే అంత అందంగా వున్నట్లు లెక్క. సినీతారలు, మోడల్స్, హౌస్ వైఫ్‌లు... ఇలా అందరూ సన్నబడడానికి తెగ తిప్పలు పడతారు. రకరకాల బ్యూటీపార్లర్స్ చుట్టూ తిరుగుతారు. మరి దక్షిణ కొరియాలోని మహిళలు సన్నబడడానికి ఓ పరికరాన్ని కనుక్కున్నారు. దీనితో నడుముకు సంబంధించిన ఓ రెండు మూడు ఎక్సర్‌సైజులు చేస్తే ఇట్టే సన్నబడతారట. ఈ పరికరాన్ని నడుము చుట్టూ వేసుకుంటూ ఎక్సర్‌సైజులు చేస్తే సింపుల్‌గా నెలకి ఐదారు కేజీల బరువు తగ్గుతారట. మరెందుకు ఆలస్యం... వాటిని ఇక్కడకు తెచ్చుకునే మార్గం ఆలోచించండి.

-శశి



నిమిషాలలా నిశ్శబ్దంగా గడిచాయి. చటుక్కున బాబాయ్ లేచి "పడుకోమ్మా .. ఊరికే మెలకువ వచ్చి...ఇలా...వచ్చాను" నెమ్మదిగా నడిచి తన మంచంకేసి వెళ్లిపోయాడు.

ఏనాడూ బాబాయ్‌ని అటువంటి మూడ్‌లో చూడని నేను ఆశ్చర్యంతో స్థాణువులా ఉండిపోయాను. కొంతసేపటికి జగదాంబ లేచి చరచరా తన వాటాకేసి నడవటం చూశాను.

★ ★ ★

"బాబాయ్!"

సాయంత్రం డాబా మీద అటూ ఇటూ పచార్లు చేస్తున్న బాబాయ్‌ని సమీపించాను కాఫీగ్లాసుతో.

"ఏమిటమ్మా?"

చుట్టూ చూసి ఓసారి మెట్లవేపు చూశాను. ఎవరేనా వస్తున్నారేమోనని. ఎవరూ లేరు.


## జైళ్ల కథ

ప్రపంచంలో జైళ్లల్లో ఎక్కువమంది ఖైదీలున్న దేశం అమెరికా అంటే ఆశ్చర్యం అనిపించవచ్చుకానీ అది నిజం. ఇప్పటికిప్పుడు 21 లక్షలమంది జైళ్లల్లో వున్నారట. 2004లోనే 48,452 ఖైదీలు జైళ్లకు చేరారని బ్యూరో ఆఫ్ జస్టిస్ చెబుతోంది. అంటే ప్రతి 138 అమెరికన్లలో ఒక్కొక్కడు ఖైదీ అన్నమాట. లక్ష జనాభాలో అమెరికాలో 726మంది ఖైదీలుంటే, బ్రిటన్‌లో 142మంది, చైనాలో 118మంది, ఫ్రాన్స్‌లో 91 మంది, జపాన్‌లో 58మంది ఉంటున్నారట. అమెరికాలో గత పదేళ్లల్లో ఎన్నో కొత్త జైళ్లని కట్టాల్సి వచ్చింది. ముఖ్యంగా డ్రగ్స్ నేరస్తులే ఎక్కువమంది. మరి ఇదే విషయంలో నిజంగా పోలీసులు పట్టుకుంటే మన దేశంలో ఎన్ని జైళ్లయినా చాలవు.

## పాపం కప్పలు

ఇటీవల జర్మనీలో వందలాది కప్పలు కొన్ని గంటల తేడాలో గ్రెనేడ్ బాంబుల్లా పేలిపోయాయిట. సైన్స్ ఫిక్షన్ సినిమాలోలా ఈ కప్పల పొట్టలు ఉబ్బిపోయి మూడడుగుల ఎత్తుకి ఎగిరి పడుతూ పొట్టలు విచ్చిపోయి చచ్చిపోయాయిట. హాంబర్గ్ నగరానికి చెందిన వెర్నర్ స్మోనిక్ అనే శాస్త్రజ్ఞుడు ఏదో వైరస్ ఇన్‌ఫెక్షన్‌వల్ల కప్పలకు ఈ గతి పట్టిందని అంటున్నాడు.

-విమలారామం




"నీ దగ్గర నాకు నాన్న కంటే కూడా చనువెక్కువ కదా!"

"కాదని అన్నానా?" కాఫీ గ్లాసు అంచుల మీంచి చూస్తూ నవ్వాడు బాబాయ్.

"నీ నవ్వు కూడా తేడాగా ఉంది బాబాయ్"

"అలాగా!"

"నువ్వలా అంటే ముట్టనట్లుంటే నేనొప్పుకోను. చెప్పు! రాత్రి...రాత్రి...నువ్వు...ఏమనాలో తెలియక ఆగాను.

బాబాయ్ గలగలా నవ్వాడు. "అమ్మాయీ నీకు సందేహం కలిగిందంటే ఊరుకోవు. నాకు తెలుసు." అని ఆగి ఎటో చూస్తూ అన్నాడు. "ఈ విషయం ఒకరికి చెపుతానని నేను అనుకోలేదు. పోనీ... ఈ చిట్టితల్లి దగ్గర దాచాలనుకోవటం లేదు. సరేగానీ మీ పిన్నికి చెప్పవుగదా!" అంటూ కొంటెగా చూశాడు. నవ్వేశాను నేను.

బాబాయ్ చేతిలోంచి కాఫీ గ్లాసు తీసుకుని కింద పెట్టి పిట్టగోడ నానుకుని నిలబడ్డాను.

బాబాయ్ అటూ ఇటూ మరికొంతసేపు పచార్లు చేశాడు. మౌనంగా ఆ తర్వాత దీర్ఘంగా నిట్టూర్చి అక్కడే ఉన్న పడక కుర్చీలో కూర్చుంటూ అన్నాడు.

"జగదాంబ, నాకు పక్కింటమ్మాయి చిన్నప్పుడు"

"ఆ!"

"ఔను నర్సాపురంలోనే వాళ్ల పుట్టిల్లు"

"మన ఊరేనన్న మాట!?"

బాబాయ్ ఓ క్షణం మళ్లీ మౌనంగా ఉండి తర్వాత తలెత్తి నాకేసి చూస్తూ "పక్కింటమ్మాయితో ప్రేమలో పడ్డం యువకులకి సహజం....నువ్వు...కథల్లో అప్పుడప్పుడు చదివే ఉంటావు" ఈ మాటలంటూ బలవంతంగా నవ్వాడు. ముఖంలో కాంతి మందగించింది. ఒక్క క్షణంలో నాకంతా అర్థమయినట్లనిపించింది. నాకు తెలియకుండానే బాబాయ్ భగ్నప్రేమ వ్యధ ముల్లుగా బాధించింది. కొంతసేపు నేనూ ఏమీ నోరు మెదపలేకపోయాను. బాబాయ్ ముఖ కవళికే అందుకు కారణం.

గయ్యాళీ, రాకాసి అని బిరుదులు పొందిన ఈ మధ్య తరగతి మహిళ, సాదా నేత చీరలో అతి సామాన్యమైన అలంకరణలో ఏ ప్రత్యేకతా కనిపించని జగదాంబ నా బాబాయ్‌కి ఒకప్పటి ప్రియురాలా?? నమ్మశక్యంగా లేదు.

"జగదాంబ కళ్లు చూశావా?" బాబాయ్ ప్రశ్న.

"ఊ! చాలా అందమైనవి" అప్రయత్నంగా అన్నాను.

"రంగు?"

"పచ్చని చాయ!"

"చిన్నప్పుడెలా ఉండేదో తెలుసా?"

"ఎలా?"

"బంగారు బొమ్మలా - మాటతీరు...వినిపించనంత మృదువు"

అవాక్కయి చూస్తున్నాను. బాబాయ్ తనలో తనే చెప్పుకుంటున్నట్లుగా మాట్లాడుతున్నాడు.

"పాపం అమాయకంగా మూడో ఏటనే సవతి తల్లి ద్వేషం చవిచూసింది. అప్పట్నుంచి, ఈ స్కౌండ్రల్ ముకుందానికి ముడివేసే దాకా ఆవిడ ద్వేషాన్నే గుమ్మరించింది జగదాంబ మీద. ఒక్కర్తే కూతురు. సవతి తల్లికి మళ్లీ పిల్లలు లేరు. నాలుగు ఎకరాల ఆస్తి. అది వృధాగా మరెవరికో పోకూడదని, తన తమ్ముడు ఆ ముకుందానికే బలవంతాన కట్టబెట్టింది. జగదాంబ తండ్రి నోరు లేని వాడు. ఆ పోలికే కూతురికొచ్చింది.

చివరి మాట విని నాకు నవ్వొచ్చింది. బాబాయ్ అది గ్రహించి, తనూ నవ్వేశాడు.

"కానీ అమ్మాయ్ చూడు మనుషులు ఎంత నీచానికి పాల్పడగలరో డబ్బు విషయంలోనే సుమా...మరి...ఇంక...దానికంతు లేదు. జగదాంబని, ముకుందాన్ని వంటరిగా ఇంట్లో వదిలి ఊళ్లో గుడికి వెళ్లొచ్చిన ఆ సవతి తల్లి తన ఆడతనం, మనసు, మమత అన్నీ మరిచిందా వేళ. చుట్టుపక్కల వాళ్లకి వినిపించేలా జగదాంబని తిట్టడం, అరవడం, మధ్యమధ్య రాగాలు... నాటక మంతా మంచి పేరు మోసిన నటిలా సాగించింది"

"ఏం నాటకం?" ఆసక్తి నాలో పెరిగిపోతోంది.

"ఏం ఉంది తను వంటరిగా ఇద్దర్నీ ఇంట్లో వదిలి వెళ్తే చేయకూడని పనే చేశారుట తమ్ముడూ, సవతి కూతురూను. "నీ తండ్రి వేరే సంబంధాలు చూస్తుంటే...నా తమ్ముడి మీద అంత మనసున్నదానివి... ముందే చెప్పరాదా? ఈ వెధవ్వేషాలెందుకే?" అంటూ కేకలు చుట్టుపక్కల ఇల్లాళ్లు బుగ్గలు నొక్కు కుని ఆ తర్వాత "వరసే కదా ముడిపెట్టండి" అన్నారు ఏకగ్రీవంగా.

ముకుందం కిక్కురు మనకుండా తలవంచుకుని, లోలోన బ్రహ్మానందమ నుభవిస్తూ నటనలో అక్కగార్ని మించిపోయాడు. నిప్పు లేకుండానే పొగ పుట్టించగల శక్తి కొందరికుందని జగదాంబ తండ్రి ఊహించలేకపోయాడు. అంతవరకు కళ్లలోనే దాచుకున్న ప్రేమని మరి భరించలేక జగదాంబ ఓనాడు పెదవి విప్పి నాముందు పరిచింది. అదే మొదటిసారి. అదే చివరిసారి మేం మాట్లాడుకోడం" బాబాయ్ ముఖంలో చిరునవ్వు ఊపిరి బిగపట్టి వింటు న్నాను.

"ఆ ముకుందం వెధవకిచ్చి చేస్తారుట నన్ను?" కళ్లెత్తి బేలగా చూస్తూ, "నువ్వేమంటావు?" అన్నట్లు అడిగింది జగదాంబ.

"నీకిష్టం లేదా?" ఏం మాట్లాడాలో తెలియని కంగారూ, ఎవరేనా వచ్చి చూస్తారేమోనన్న బెదురూ నాకు.

"నాకా? వాడంటేనా?" జగదాంబ ముఖంలో ఏం కనిపించిందనుకు న్నావు? "ఒకత్తి దొరికితే ఇప్పుడే వెళ్లి వాడిని నిలువునా చీరనా" అన్నంత ఆవేశం కనిపించింది.

"మరేం చేస్తావిప్పుడు? పెద్దవాళ్లు..." అంటూ నీళ్లు నమిలాను నేను. గుండెలో ఏదో వినిపిస్తోంది. కానీ మన పెద్దల హుంకారాలు ఊహించుకుని, నా గుండె పాడేది నేనే వినిపించుకోలేకపోయాను. నేనా మాట అనగానే ఆ విశా లమైన కళ్లెత్తి "అంతేనా?" అన్నట్లు చూసింది.

"నువ్వయినా ధైర్యం చేయలేదా బాబాయ్!" విస్మయ పడుతూ అడి గాను.

"ఆనాడు నీ బాబాయ్ పద్దెనిమిదేళ్ల వాడు. శాఖ వేరు. అంతస్తు వేరు. అంటారనే తెలుసుకొని "ఐతే యేం?" అనడిగే ధైర్యం లేదు. పైగా సవతి తల్లి సృష్టించిన అపవాదు ఒకటి"

బాబాయ్ పక్కన ముకుందాన్ని పోల్చుకుని "ఎంత అదృష్టహీనురాలు" అనుకున్నాను జగదాంబని తల్చుకుని. బాబాయ్ మనసులో ఆనాటి బంగారు బొమ్మే సజీవంగా ఉందన్నమాట. తన నిస్సహాయత, తను ద్వేషించే ముకుం దంతోనే జీవితం పంచుకోవలసి రావడం...పాపం! జగదాంబ.

దట్టంగా మబ్బులు ముసిరిన ఆకాశం జగదాంబ ఇప్పుడు ఉరుముతుంది. ఫెళఫెళలాడుతుంది. జనం నోళ్లలో గయ్యాళి అయింది. సవతి తల్లి క్రూరత్వం, ముకుందం వంచన అన్నీ ఆమె నిస్సహాయతని వేనోళ్ల చెప్పేస రికి, తెలియకుండానే ఆమెలో కసి, కోపం బయలుదేరి ఉంటాయి. మార్దవం, లాలిత్యం, సౌమ్యత, శాంతం అన్నీ ఆమె దెబ్బ తిన్న మనసులోంచి జారుకు న్నాయి.

కానీ, కృష్ణా ఓ విధంగా ఆమె ఏకాకి. సానుభూతి అనే చల్లనిగాలి సోకి ఉండదింతవరకూను. అదే జరిగి ఉంటే ఆమె ఏనాడో వర్షించి తన దుఃఖ భారాన్ని తీర్చుకుని ఉండేది" బాబాయ్ కళ్లు చెమ్మగిల్లాయి.

* * *

జగదాంబ నాకిప్పుడు కొత్త రూపంలో కనిపిస్తోంది. ఇంతకుముందులా ఆవిడ్ని చూడలేకపోయేదాన్ని. పైగా మరో ముఖ్యమైన విషయం మీకు చెప్పాలి.

బాబాయ్‌ని ఆవిడ మొదటి రోజే బాగా గుర్తుపట్టింది. ఆనాటి రాత్రి, ఆ నిశ్శబ్దంలో దీనాతిదీనంగా, తన తొలిప్రేమ తలపులని తవ్వి తలెత్తుకుని ఉంటుంది. బాబాయ్ తన ఇంటి పక్కనే కాపురం రావడం ఆమెలో ఏ మార్పు కలిగించిందో నాకు తెలియదు గానీ ఊరివారంతా మాత్రం నిర్ఘాంత పోయారు. "జగదాంబ నోరు వినిపించటం లేదే" అని.

మా పక్కనున్న సంగీతం మాస్టారు ఆశ్చర్యంగా "జగదాంబ మౌనరాగం ఆలపిస్తున్నదేం చెప్మా?" అనేవారు.

జగదాంబ ఇప్పుడు-

విరాగిలా, మౌనిలా మారిపోయింది.



## తాపత్రయం

ఇటీవల కాలంలో బంపర్ హిట్టయిన సినిమాలే లేవు. జనా నికి ఎలాంటి సినిమా నచ్చు తుందో ఎలాంటిది నచ్చదో బేరీజు వేసుకోలేకపోతున్నారు సినీ జనాలు. అందుకనే తమ చిత్రాల్ని విడుదల చేసేటప్పుడు రకరకాల ప్రమోషన్ టెక్నిక్‌లు ప్రదర్శిస్తున్నారు. అందులో భాగంగానే అర్షద్ వార్సి-మహిమా చౌదరి తమ చిత్రం 'కుచ్ మీఠా హోజాయ్' సిని మాకి పబ్లిసిటీ కోసం ఆ సినిమా రిలీజైన ముంబాయి థియేటర్లలో మొదటి రోజు తామే వచ్చి బుకిం గ్‌లో టికెట్లని అమ్మడం మొదలె ట్టారట. స్వయంగా హీరోహీరో యిన్లే టిక్కెట్లు అమ్ముతుంటే ఆ సినిమాకి పబ్లిసిటీ రాకుండా వుంటుందా? ముందు ఏదో రకంగా జనాన్ని రప్పించగలిగితే టాక్‌ని బట్టి సినిమా ఆడుతుంది కదాని వీళ్ల తాపత్రయం కాబోలు!

ఏది చెప్పినా టీ.వీ ద్వారా చెబితేనే తలకెక్కుతుందని...

